సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం | 30 జనవరి 2025 | పేజీలు 8


# ఈవీఎం గోడౌన్‌లు కలెక్టర్ తనిఖీ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :**

ప్రతి నెల నిర్వహించే తనిఖీలో భాగంగా రేణిగుంట వద్ద గల ఈవీమ్స్ వివిప్యాట్‌లను భద్రపరిచే గోడౌన్‌లను బుధవారం తనిఖీ చేశారు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. తనిఖీ లో భాగంగా షట్టర్లకు వేసిన సీళ్లను, సిసి కెమెరాలను పరిశీలించి భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్, నోడల్ అధికారి సుధారాణి, ఎన్నికల సూపరింటిండెంట్ ప్రసాద్, రేణిగుంట తహసిల్దార్ సురేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు వారి స్వార్థం కోసం కాకుండా

# దేశం కోసం ఆలోచించాలి

- రోటరీ క్లబ్ కృషి వలన ప్రపంచ వ్యాప్తంగా పోలియో కేసుల తగ్గుముఖం
- 41వ జిల్లా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :**

రోటరీ క్లబ్ కృషి వలన ప్రపంచ వ్యాప్తంగా పోలియో కేసుల సంఖ్య 99శాతం తగ్గాయని వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక శిల్పారామం నందు రోటరీక్లబ్ వారి ఆధ్వర్యంలో 29, 30వ తేదీలలో నిర్వహిస్తున్న జ్ఞాన క్రియ సమ్మేళనం 41వ జిల్లా సమావేశంలో మొదటి రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్‌కు సంబందించిన ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్ర సభ్యులందరికీ శుబాకాంక్షలు తెలిపారు. రోటరీ క్లబ్ కృషి వలన దేశ, ప్రపంచ వ్యాప్తంగా 99 శాతం పోలియో కేసులు తగ్గాయని, వారు చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. బుధవారం తిరుపతి నందు కలియుగ వెంకటేశ్వర స్వామి కొలువున్న ప్రదేశంలో

-మిగతా 2లో

జీఎస్ఎల్వి ఎఫ్-15 రాకెట్ గగనతల ప్రయోగం విజయవంతం

షార్‌లో అంబరాన్నంటిన శాస్త్రవేత్తల సంబరాలు

# జయహో..ఇస్రో



- సైన్స్ ఫెయిర్ నందు ప్రతిభ చూపిన సూళ్లూరుపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో కలిసి షార్ కేంద్రంలో వందో ప్రయోగమైన జీఎస్ఎల్వీ ఎఫ్-15
- రాకెట్ ప్రయోగాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్ :**

ఇస్రో భారత అంతరిక్షంలో మరో మైలు రాయిని చేరుకుంది. శ్రీహరికోటలోని షార్ నుంచి తన వందో ప్రయోగమైన జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్‌ను నేటి బుధవారం ఉదయం 6.23 గంటలకు రోదసిలోకి సక్సెస్ ఫుల్‌గా దేశీయంగా రూపొందించిన ఈ క్రయోజనిక్ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపి భారత కీర్తిని మరింత ఇనుమడింప చేసింది. జిఎస్ఎల్వి ఎఫ్-15 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను సిబ్బందిని అభినందించిన ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్. ఇస్రో తన వందో రాకెట్ ప్రయోగం శ్రీహరికోట షార్ - సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ నుండి చేపట్టిన నేపథ్యంలో సూళ్లూరుపేట పట్టణంలోని విద్యార్థినీ విద్యార్థులు సుమారు 500 మందిని గ్యాలరీ నందు వీక్షించే విధంగా ఏర్పాటుతో, అలాగే తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ దంపతులు సైన్స్ ఫెయిర్ నందు అద్భుతమైన ప్రతిభ కనబరచిన సూళ్లూరుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్.కె ఆఫ్రీద్ 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.హిమ హన్సిని పదవ తరగతి విద్యార్థినిని ఇస్రో రాకెట్ ప్రయోగ వీక్షణకు తమతో పాటు తీసుకుని వెళ్లారు. అబ్బురపరిచే విధంగా ఇస్రో

-మిగతా 2లో

# సోషల్ మీడియా ప్రతినిధులపై పోలీసులకు టీడీపీ ఫిర్యాదు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :**

ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త బ్రహ్మర్షి డా. చాగంటి కోటేశ్వర రావు తిరుమల యాత్రలో భాగంగా టిటిడిలో అవమానం అంటూ దుష్ప్రచారం చేసిన సోషల్ మీడియా ప్రతినిధులపై తిరుపతి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో జనవరి 28, 2025న టిటిడి ఫిర్యాదు చేసింది. దీంతో హైదరాబాద్ కేంద్రంగా ఉన్న డయల్ న్యూస్, పోస్ట్ 360, జర్నలిస్ట్ వైఎన్ఆర్ నిర్వాహకులపై తిరుపతి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో కేసు నెం.13/2025గా నమోదైంది. బ్రహ్మర్షి డా. చాగంటి కోటేశ్వర రావు తిరుమల పర్యటనపై వాస్తవ సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా టిటిడి వెల్లడించినా, సదరు సోషల్ మీడియా ప్రతినిధులు 1. డయల్ న్యూస్, హైదరాబాద్, (2.)పోస్ట్ 360, హైదరాబాద్, (3.)జర్నలిస్ట్ వైఎన్ఆర్, హైదరాబాద్, వారు పదే పదే టిటిడి ప్రతిష్టను దెబ్బతినేలా వాస్తవాలను వక్రీకరించి దురుద్దేశంతో అవాస్తవాలను ప్రచారం చేశారు. దీంతో సదరు ప్రతినిధులపై తిరుపతి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడంతో పాటు న్యూఢిల్లీలో, విజయవాడలో గల పిఐబీ (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) వారికి ఫిర్యాదు చేయడమైనది. అదేవిధంగా భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చాగంటి కోటేశ్వర రావు ఆధ్యాత్మిక అభిమానుల మనోస్థైర్యాన్ని పలుచన చేసేలా విష ప్రచారం చేసిన సదరు సోషల్ మీడియా సంస్థల లైసెన్స్ లను రద్దు చేయాలని యూట్యూబ్ మేటా మేనేజ్మెంట్ వారికి కూడా ఫిర్యాదు చేశారు. వాస్తవానికి డా.చాగంటి కోటేశ్వర రావు జనవరి 14న శ్రీవారి దర్శనం, జనవరి 16వ తేదీ సాయంత్రం టిటిడికి చెందిన మహతి ఆడిటోరియంలో ప్రవచనాలు ఇచ్చేందుకు 2024, డిసెంబర్ 20న టిటిడి ప్రొసిడింగ్స్ ఇచ్చింది. వారికి ఉన్న కేబినేట్ ర్యాంక్ ప్రోటోకాల్ ప్రివిలేజ్ ప్రకారం జనవరి 14న శ్రీవారి దర్శనం ఏర్పాట్లను చేసింది. అందులోభాగంగా, రాంబగీఛ గెస్ట్ హౌస్ నుంచి శ్రీవారి ఆలయానికి వారిని తీసుకెళ్లేందుకు బ్యాటరీ వాహనాలను, శ్రీవారి ఆలయానికి బయోమెట్రిక్ ద్వారా అనుమతించేందుకు టిటిడి ఏర్పాట్లను చేసింది. టిటిడి చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లను వారు సున్నితంగా తిరస్కరించి, సామాన్య భక్తుల తరహాలోనే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి శ్రీవారి ఆలయానికి చేరుకురుకుంటానని అతనే స్వయంగా వెల్లడించి శ్రీవారిని దర్శించుకున్నారు. జనవరి 8వ తేదీన తిరుపతిలో జరిగిన తోపులాట ఘటన నేపథ్యంలో చాగంటి వారి ప్రవచన కార్యక్రమాన్ని వాయిదా వేస్తే బాగుంటుందని వారి దృష్టికి టిటిడి ఉన్నతాధికారులు తీసుకెళ్లగా, ఈ విన్నపాన్ని చాగంటి వారు అంగీకరించారు.



తదుపరి వారి అనుమతి తేదీలను మరోసారి తీసుకుని ప్రవచనాలు ఇచ్చేందుకు టిటిడి నిర్ణయించింది. వాస్తవం ఇలా ఉండగా బయోమెట్రిక్ ద్వారా కాకుండా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి శ్రీవారి ఆలయంలోకి అనుమతించారని, చివరి నిమిషంలో పరిపాలనా కారణాల రీత్యా చాగంటి వారి ప్రవచనాల కార్యక్రమాన్ని టిటిడి రద్దు చేసినట్లు అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేశారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిష్ట ఉన్న టిటిడి సంస్థను పలుచన చేస్తూ ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను పదే పదే దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులపైనా, సంస్థలపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరించింది.

### ఈవ్ టీజింగ్ చేస్తే సోమవారం గ్రీవెన్స్‌లో

# కలెక్టర్, జేసీలకు ఫిర్యాదు చేయవచ్చు

- చైల్డ్ కేర్ హెల్ప్ లైన్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించండి
- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులను వేధించడం, ఈవ్ టీజింగ్ సమస్యలు ఉన్నట్లయితే సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్, జేసీలకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నందు మిషన్ వాత్సల్య పథకం అమలు తీరుపై కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రధానంగా సమాజంలో మహిళలు, పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను, వేధింపుల నుండి వారిని కాపాడేందుకు చైల్డ్ మ్యారేజ్‌ను అరికట్టేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో క్షేత్రస్థాయి వరకు పని చేయాల్సిన అవసరం ప్రాధాన్యత ఎక్కువ కలదని తెలిపారు. పాఠశాలల్లో కళాశాలల్లో చదివే విద్యార్థులు వేధింపులకు గురవుతున్న ప్రతి సోమవారం కలెక్టరేట్ లో జరిగే గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు

-మిగతా 2లో

# కె వడ్డేపల్లిలో పశు వైద్య శిబిరం...

**పాకాల మేజర్ న్యూస్ :** రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని పాకాల మండలం కె వడ్డేపల్లి లో మంగళవారం సర్పంచ్ వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పశువులకు పిడుదుల ముందు, పిచికారి చేసి, మేకలకు, దూడలకు, పశువులకు, నట్టల నివారణ మందు తాగించడం జరిగింది. అదేవిధంగా పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. అనంతరం పశువులకు స్ప్రే మందులు చేసి, పశువులకు సంబంధించిన కొన్ని ఉచిత మందులు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డాక్టర్ జెవి రమణ, సుధాకర్ నాయుడు, శశికళ, సుబ్రహ్మణ్యం, గిరి, బాలాజీ, పశు వైద్య శిబిరం సిబ్బంది డాక్టర్ మోహనకుమారి, ధనలక్ష్మి, అనిల్ కుమార్, సరిత, ఆనంద్, ముని శంకర్, రైతులు పాల్గొనడం జరిగింది.



# కృపసేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో వృద్ధులకు అన్నదానం



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో బుధవారం టి, కమలమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా కూతురు కృప వాణి సహాయంతో అన్నదానం చేశారు.

ఈ సందర్భంగా కృప వాణి మాట్లాడుతూ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో తల్లి లాంటి తల్లులు తండ్రి లాంటి తండ్రులు ఉన్నారని వాళ్ళని మా తల్లితండ్రులు రూపంలో చూసుకుంటూ ఒక్క పూట అయిన వాళ్ల కడుపులు నింపాలని ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహించామని అలాగే ప్రజలు, యువత, ప్రతి ఒక్కరూ సందర్భం ఏదైనా కానీ సమాజంలో జీవిస్తున్న నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులకు అండగా నిలవాలని, కోరారు. ఈ కార్యక్రమంలో కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, అత్తి మంజరి గోపాల్, పర్వతాల రమేష్, చవల, సురేంద్రబాబు, ప్రతాప్ కుమార్, పేయ్యల రమణయ్య, ఓం సాయిరాం చారిటీస్ నిర్వాహరాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం తప్పనిసరి

**గుడిపాల, మేజర్ న్యూస్:** పిల్లలు చదువుతోపాటు వ్యాయామం కూడా తప్పనిసరిగా చేస్తేనే ఆరోగ్యకరంగా ఉంటారని గుడిపాల పీహెచ్సి డాక్టర్ చంద్రమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నరహరిపేట ఉన్నత పాఠశాల ఆవరణంలో భవితా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా రావడంతో పాటు వ్యాయామం, యోగా, మెడిటేషన్ ఇలాంటివి చేయాలని సూచనలు ఇచ్చారు. అనంతరం సిబ్బందితో కలిసి ప్రతి ఒక్క పిల్లలను వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర ఉపాధ్యాయురాలు వాణిశ్రీ, భబిత తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరుని అరెస్టు చేసిన పోలీసులు

**– ఏడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:**




కార్వేటినగరం మండల పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీపై పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు దర్యాప్తు చేసి చాకదక్యంగా దొంగను వై చంద్రబాబు 34 సం వై సుబ్రహ్మణ్యం వావిళ్ళ చేను గ్రామం వెదురుకుప్పం మండలంకి చెందిన వ్యక్తిగా గుర్తించి పట్టుకొని ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేదించిన పోలీసులను చిత్తూరు జిల్లా నగిరి డి.ఎస్.పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ రివార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ హనుమంతప్ప, ఎస్సై రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పంటలతోనే ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తే ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కారంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు బుధవారం ఎస్ఆర్ పురం మండలం చిన్న ఉయ్యూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలో వ్యవసాయ పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు వారి భూములకు భూసారాన్ని పరిరక్షించుకోవాలి భూసారాన్ని బట్టి మందులు వాడుకోవాలి అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా వివిధ పంటలు సాగు చేసినవి కూరగాయలు వంటివి తీసుకుంటే మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలుగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండలం వ్యవసాయ అధికారి నర్మదా అగ్రికల్చర్ అసిస్టెంట్ దిలీప్ రోజా టిడిపి నాయకులు గుండయ్య ఎమ్మెల్యే పి ఏ లోకేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జయహో... ఇస్రో

*(మొదటి పేజీ తరువాయి)*

తన వందో రాకెట్ నేటి బుధవారం ఉదయం తెల్లవారుజామున 6.23 గం.లకు షార్ శ్రీహరికోట నుండి గగనతలంలోకి విజయవంతంగా పంపిన కార్యక్రమాన్ని వారు వీక్షించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ గౌరవ ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్, డైరెక్టర్ షార్ సైంటిస్ట్ ఎ.రాజరాజన్, శాస్త్ర వేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలిపి చైర్మన్ ,డైరెక్టర్ షార్ వారితో కలిసి ఫోటోలో పాలుపంచుకున్నారు. భారత కీర్తిని ప్రపంచ పటంలో ఉన్నత స్థానంలో నిలుపుతున్న ఇస్రో మరియు వారి బృందాన్ని కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూళ్లూరుపేట కిరణ్మయి , శాస్త్రవేత్తలు కూడా ఉన్నారు.





# ప్రతి ఒక్కరు వారి స్వార్థం కోసం కాకుండా దేశం కోసం ఆలోచించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ సమావేశం నిర్వహించడం శుభపరినామమని తెలిపారు. మన రాయలసీమ, కడప జిల్లా, ప్రొద్దుటూరుకు చెందిన వ్యక్తి రోటరీ జిల్లా గవర్నర్ గా ఎన్నికైన సాదు గోపాల కృష్ణ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోటరీ ద్వారా దేశ, ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని, ప్రతి ఒక్కరిలో మంచి చెడు అనే గుణాలు ఉంటాయని అవి మంచికి వాడాలని తెలిపారు. అలాగే మనం దేశం మొదట, పార్టీ తరువాత, నేను చివర అనే సిద్దంతంతో ముందుకెళ్లాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు వారి స్వార్థం కోసం కాకుండా దేశం కోసం ఆలోచించాలని అప్పుడే దేశం బాగుంటుందని, ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుకు రావాలని తెలిపారు. పలు స్వచ్ఛంద సంస్థలు ఇలా సేవా కార్ర్యక్రమాలు చేయుటకు ముందుకు వస్తున్నారని, వారు కూడా మంచి మంచి కార్యక్రమాలు చేపట్టాలని, అలా చేయడం వలన గుర్తింపు వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కు సంబందించిన ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్ర సభ్యులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్ చేస్తే సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్, జేసీలకు ఫిర్యాదు చేయవచ్చు

*(మొదటి పేజీ తరువాయి)*

జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయ వచ్చునని తెలిపారు. దీనితో పాటు మండల స్థాయిలో ఎంఈవోలు ఉపాధ్యాయులతో కూడా కమిటీని ఏర్పాటు చేయాలని ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ధైర్యం చెప్పి సమస్య నుండి బయటపడేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐసిడిఎస్ ద్వారా నిర్వహిస్తున్న చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లో పటిష్టమైన భద్రత ఉండాలని పిల్లల భద్రతతో పాటు వారి కందించే అన్ని వసతుల గురించి తెలుసుకొని లటుపాట్లు ఉంటే సరిదిద్దాలని తెలిపారు. లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా చైల్డ్ లేబర్ ను గుర్తించి క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖలన్ని సమన్వయంతో ఈ అంశంలో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎం. ఎస్. భారతి,ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి,జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధారాణి,డీఈఓ వరలక్ష్మి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గుండె జబ్బు ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలపై రోగులకు అవగాహన

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద స్టెమీ ప్రోగ్రామ్ నిర్వహించాము. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమాజంలో వైద్యులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గుండె జబ్బులు ద్వార వచ్చే ఆరోగ్య సమస్యలు గురించి వివరించడం జరిగింది. గుండె నొప్పి వచ్చిన వెంటనే తీసుకోవలసిన అవసరమైన చర్యలు గురించి వివరించడం జరిగింది. మేము కొన్ని రక్త పరీక్షలను బి.పి. పరీక్షలను మరియుఈ సి జి పరీక్షలు యొక్క ఆవశ్యకతని వివరించడం జరిగింది. 45000 ఖరీదైనా ఇంజెక్షన్ మన సి. హెచ్.సి కార్వేటి నగరం నందు అంధుబాటులో ఉంటుంది. అవసరమైన పేషెంట్స్‌కి ఉచ్చితంగా ఇవ్వడం జరుగుతుంది. ఇ సమావేశంలో సిబ్బంది మరియు వైద్యులు .భాగ్యలక్ష్మి .డి.ఎస్.గోపీనాధన్ పి. శృతి,సత్యవాణి, యూసుఫ్ పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం...

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సామంచి శ్రీనివాసులు ను కచ్చాపి స్టేడియంలో బుధవారం జరిగిన సన్మానంలో , ప్రముఖ పా రి శ్రా వి ం క వే త్త బాలకృష్ణారెడ్డి, తిరుపతి జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, జిఎం గ్రూప్ ఆఫ్ హెూటల్ అధినేత గుణకల మురళి, జ్యుడీషియల్ ప్రోటోకాల్ ఆఫీసర్ ధనుంజయ నాయుడు, అబుదాబి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ లు, పాల్గొని సామంచి శ్రీనివాసుల ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్పోర్ట్స్ మీట్

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం స్పోర్ట్స్ మీట్ 2కె25 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 11 రకాల ఆటల పోటీల విజేతలకు మెమెంటోలు మరియు మెడల్ 200లకు పైగా విద్యార్థిని విద్యార్థులకు బహుకరించారు. ముఖ్యఅతిథి ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి ఎంతో అభినందనీయమని మరియు స్పోర్ట్ వలన ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చు కోవచ్చుని చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణి%శీ%చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ యం శివకుమార్ రెడ్డి ,పీడీ చైతన్య ,ఉద్యాయులు విద్యార్దులు. తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## కొండరాజు పల్లిలో వైద్య శిబిరం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కాసరం పంచాయితీ కొండరాజు పల్లి గ్రామంలో ఎమ్మెల్యే, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది, గ్రామంలో అందరికి వైద్య పరీక్షలు చేసి మందులు వెయ్యడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ. కార్యకర్తలు, నాయకులు. సంద్ర, హరినాయుడు. గాలి, వంశిధరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని వాంపల్లి గ్రామంలో రైతులు అపాచీ కంపెనీ కోసం భూములు కోల్పోయామని, ఇప్పటి వరకు 20 మంది రైతుల భూములకు నష్టపరిహారం ఇవ్వలేదని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటాని శ్రీకాళహస్తి పట్టణం పార్టీ కార్యాలయంలో కలిసి న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తప్పకుండా అధికారు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమావాస్య సందర్భంగా అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## అంగన్ వాడి వర్కర్లు హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి




**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** అంగన్వాడి వర్కర్లు మరియు హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంగన్వాడి గూడూరు రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ. ఇంద్రావతి, బి.ఎస్.ప్రభావతి లు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐ.సి.డి.ఎస్ స్కీమును సంస్థాగతం చేయుటకు, గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ చెల్లింపు, 2 ఆగస్టు 2024 (ఎస్.పి.సి.ఎ. ఎన్.ఓ.8164 ఆఫ్ 2015) న గుజరాత్ హైకోర్టు ఆదేశాలు ప్రకారం గ్రేటు "త్రీ" మరియు గ్రేడ్ "ఫోర్" ప్రభుత్వ ఉద్యోగులుగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లను క్రమబద్ధీకరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి రూరల్ అధ్యక్షురాలు ఏ.ఇంద్రావతి, కార్యదర్శి బి.ఎస్ ప్రభావతి, కమిటీ సభ్యులు బి.మంగమ్మ,జె.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించండి



డక్కిలి, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించాలని డక్కిలి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు అన్నారు. బుధవారం వెల్లంపల్లి గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశార ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సులభ తరమైన విద్యాబ్యాసం చేయాలని సూచించారు. అనంతరం మధ్యహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు.

## అందకారంలో పురపాలక సంఘం ప్రధాన రహదారి!

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘం పరిధిలో రాత్రైతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారితోపాటు రహదారి నుంచి అనుసందానమై ఉన్న రహదారుల్లోనూ వీధి దీపాలు లేక పోవడంతో అసాంఘిక కార్యకలాపాల మధ్య ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆర్టీసి బస్టాండ్ నుంచి రాపూరు రాజంపేట రహదారి లో వంతెన సమీపం వరకు రెండు వరుసల రహదారికి మధ్యలో నియంత్రిక (డివైడర్) ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ డివైడర్‌పై విద్యుత్ దీపాల ఏర్పాటు చేసి ఉన్నారు. అయితే కొన్ని నెలల తరబడి ఈ దీపాలు వెలుగులు లేవని పట్టణ ప్రజలు తీవ్ర తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పాత బస్టాండ్ నుంచి రాణీపేటకు వెళ్లేందుకు అగ్నిమాపక శాఖ కార్యాలయం మీదుగా ఉన్న రహదారిపై కూడ విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ నిత్యం ప్రభుత్వ క్రీడా మైధానంకు వెళ్లే వాళ్లు రాణీపేటకు వెళ్లే ప్రజలు రాత్రి సమయంలో చీకట్లో భయాందోళనకు గురి అవుతున్నారు. ఈ ప్రాంతంలోనే సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదరుగా ఉన్న ఈ ప్రాంతంలో పోలీస్ నివాస సముదాయాలు పాతవి, అంబేద్కర్ భవిన్ కూడ పాడుబడిన పరిస్థితుల మధ్య చీకట్లో ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలు జోరుగా సాగుతాయని ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా పురపాలక సంఘం అధికారులో పట్టణంలో విద్యుత్ కాంతులు విరజిమ్మే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.



# దావోస్ పర్యటన మంచి ఫలితాలు వచ్చాయి

**- తేదేపా సీనియర్ నేత డాక్టర్ దార అంకయ్య**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు,దావోస్ పర్యటన మంచి ఫలితాలు వచ్చాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య హర్షం వ్యక్తం చేశారు. అంచనాలకు మించి పెట్టుబడులతో తిరిగి రావడం చాలా శుభపరిణామమని పేర్కొన్నారు. ఆరు నెలల పాలన చూసి పారిశ్రామిక పెట్టుబడుల విషయంలో వినూ త్న ఆలోచనలు, సులభతర విధానాలు ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, సింగిల్ ఎండో విధానంలో అనుమతులు ప్రపంచ పారిశ్రామిక వేత్తలను రాష్ట్రం వైపు ఆకర్షితులయ్యేలా చేసిందన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఎముకలు కోరికే -60 డిగ్రీల చలిని సైతం లెక్క చేయకుండా రాష్ట్రంలో పారి శ్రామిక విప్లవం తేవడానికి దావోస్ నడివీధుల్లో సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పడిన శ్రమ మంచి ఫలితాలు అందిస్తుందని ప్రశంసించారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలతో పాటు అనేకమంది పారిశ్రామిక వేత్తలు సీఎం నారా చంద్రబాబునాయుడు దూరదృష్టిని మెచ్చుకుని దేశంలోనే ఏపీని నంబర్ వన్ గా నేడు సీఎం నారా చంద్రబాబు నాయుడు మార్చారని ప్రశంసించారు.

**యువగలం పాదయాత్రతో వైసిపి కనుమరుగు...**

నాటి వైకాపా ప్రభుత్వవైఫల్యాలను ఎండగడుతూప్రజల కష్టాలు వింటూ కన్నీళు తుడుస్తూ యువనేత మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాద యాత్ర రెండేళ్లు పూర్తి చేసుకుందని, యువగళం పాద యాత్రతో రాష్ట్ర రాజకీయాలను కీలక మలుపు తిప్పిన ఘనత మంత్రి నారా లోకేష్‌కే చెందుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.చెప్పారు. నాటి వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అరాచకాలు పెరిగి, వ్యవస్థలు నాశనమైన సందర్భంలో.. ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి, వారికి అండగా నిలవడానికి. నేనున్నానని భరోసా ఇవ్వడానికి పాదయాత్ర చేపట్టారన్నారు. నాటి వైకాపా ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించినా, కేసులు పెట్టినా.. ఉక్కు సంకల్పంతో 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి చరిత్ర సృష్టించారన్నారు.నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర తోనే ప్రజల్లో చైతన్యం వచ్చిందని, రైతులు, యువత, మహిళలు, వృద్ధులు అన్ని వర్గాల వారు మద్దతుగా నిలిచారన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించడంలో యువగళం పాదయాత్ర కీలక పాత్ర పోషించిందన్నారు. పాదయాత్ర సందర్భంగా ప్రతి వంద కిలోమీటర్లకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని.. మొదటి 100 కిలోమీటర్ల పూర్తి చేసుకున్న ఘనత నారా లోకేష్ బాబుకే చెందుతుందన్నారు. యువగళం స్ఫూర్తితో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ, మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు.

## మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తిఅర్భన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి భరద్వాజ తీర్థంలో తై అమావాస్య ఉత్సవానికి విచ్చేసిన భక్తులకు శ్రీ సత్య వ్రత భాస్కర క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా పార్టీ సీనియర్ నాయకురాలు బొజ్జల బృందమ్మ. తేజోభారత్ ట్రస్ట్ వ్యవస్థాపకరాలు కోలావిశాలాక్షి అన్నదానాన్ని ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గరికపాటి కుటుంబానికి ఆ పరమేశ్వరుడు ఇచ్చిన వరం భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేయడం మహాత్భాగ్యమని వారు ఈ సందర్భంగా అన్నారు. శ్రీకాళహస్తి భరద్వాజ తీర్థంలో శ్రీ సత్య వ్రత భాస్కర క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అమావాస్య ఉత్సవం సందర్భంగా ప్రతి ఏడాది ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. శ్రీ సత్య వ్రత భాస్కర క్షేత్ర ట్రస్ట్ సభ్యులు గరికపాటి రమేష్ బాబు, గరికిపాటి చంద్రశేఖర్‌లు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాని తెదేపా పార్టీ సీనియర్ నాయకురాలు బొజ్జల బృందమ్మ. తేజో భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకరాలు కోలావిశాలాక్షి ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా తెదేపా పార్టీ సీనియర్ నాయకురాలు బొజ్జల బృందమ్మ తేజోభారత్ ట్రస్ట్ వ్యవస్థాపకరాలు విశాలాక్షి మాట్లాడుతూ.. తాము భరద్వాజ తీర్థం యొక్క విశిష్టతను చాగంటి కోటేశ్వరరావు ప్రసంగాల ద్వారా తెలుసుకున్నామని, మహా అద్భుతమైన తీర్థం, ఈ భరద్వాజ తీర్థం అన్నారు, తైఅమావాస్య సందర్భంగా ఈ భరద్వాజ తీర్థంలో స్వామి అమ్మవారిల అభిషేకాలు తిలకించడం తమ పూర్వజన్మ సుకృతమన్నారు. మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఈ భరద్వాజ తీర్థానికి రహదారి ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా మాజీ మంత్రి సతీమణి బొజ్జల బృందమ్మ గుర్తు చేశారు. విశిష్టమైన భరద్వాజ మహర్షి నిలయంలో భక్తులకు అన్నప్రసాదాలు అందించే అదృష్టం గరికిపాటి కుటుంబానికి దక్కడం మహబ్భాగ్యం అన్నారు. గరికపాటి రామచంద్రయ్య శ్రీకాళహస్తి క్షేత్ర ప్రాశస్త్యం చాటడానికి విశేష కృషి చేశారన్నారు. గరికపాటి రమేష్ బాబు మాట్లాడుతూ పరమేశ్వరుని అనుగ్రహంతో అనుదానం చేస్తున్నామన్నారు.

## వైభవంగా నడివీధి గంగమ్మ జాతర



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొండి వెంగనపల్లి గ్రామంలో నడివీధి గంగమ్మ జాతర అత్యంత వైభవంగా జరిగింది. గంగమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా గ్రామమంతా విద్యుత్ దీపాలతో మెరిసిపోయింది.

## సిమెంటు రోడ్లు నిర్మాణాలతో పల్లె వీధులకు మహర్దశ



**కేవీబి పురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో ప్రతి పల్లెలోని వీధులకు సిమెంటు రోడ్లు నిర్మించనున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.బుధవారం వెంకట రాజులకండ్రిగ గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు.ముఖ్యఅతిథిగా జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి,టిడిపి మాజీ మండల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్ పరమశివం లోకయ్య రెడ్డి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోనూ దసలవారీగా సిమెంట్ రోడ్లు వేస్తామన్నారు.ప్రతి పంచాయతీలోనూ మౌలిక వసతులను కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.గతంలో మంజూరు ప్రారంభం కానీ టిటిడి కళ్యాణ మండపం,దాసుకుప్పం బైపాస్ నిర్మాణాలకు సంబంధించి దృష్టి సారించడం జరిగిందన్నారు.టీపీ కోట రోడ్డు నిర్మాణం సంబంధిత కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు.మళ్లీ దీనిపై కదలిక తీసుకొచ్చి రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానన్నారు. అంతకుమునుపు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం,పలువురు అధికారులతో కలిసి దాదాపు 5 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు నూతన సిమెంట్ రోడ్లకు శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి,ఉపాధి ఇన్చార్జ్ ఏపీవో లోకమ్మ,ఇంచార్జ్ ఆర్ఐ సురేష్,హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ భాను ప్రకాష్ సుజాతసుధాకర్రాజు,అల్లప్పగుంట సర్పంచ్ బాబు, టిడిపి నాయకులు మురళి( చికెన్ చిన్న) శశిమోహన్ నాయుడు,ప్రభాకర్ రెడ్డి హేమభూషణం,నారాయణ, సుబ్రహ్మణ్యం రాజు, ఆనంద్, అరుల్ నాదన్,జనసేన నాయకుడు రూపేష్ కుమార్, బాలమురళీకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక పాఠశాల పెళ్లకూరు ను స్థానిక తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరు పట్టీని పరశీలించారు. అదేవిదంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.ఈ తనిఖీలో గ్రామ రెవిన్యూ అధికారి వంశీ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.





## నారాయణగిరి ఉద్యానవనాల్లో మైమరపించిన దాసపదాల సంకీర్తనాగానం

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాలు బుధవారం సాయంత్రం శ్రీ పురందరదాసులవారి కీర్తనలతో మార్మోగాయి. శ్రీ పురందరదాసులవారి ఆరాధన మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. ముందుగా శ్రీవారు ఉభయదేవేరులతో కలిసి నారాయణగిరి ఉద్యానవనాలకు వేంచేపు చేశారు. ఈ సందర్భంగా చల్లటి సాయంత్రం వేళ నిర్వహించిన ఊంజల్ సేవలో దాస సంకీర్తనల గానం భక్తులను మైమరపింపచేసింది. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో దాస భక్తులు సామూహికంగా పురందరదాస కృతులను ఆలపించారు. టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి, దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, ఇతర అధికారులు, 3,500 మందికి పైగా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలకు చెందిన భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.





## చంద్రన్న ప్రభుత్వంలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి

### – వీఆర్ కండ్రిగలో మినీ గోకులం షెడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లోనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. సత్యవేడు మండలం వీఆర్ కండ్రిగ లో రూ.2.30 లక్షలతో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్డు ను బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో పాడి రైతులు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మినీ గోకులం షెడ్డుల నిర్మాణాలు తలపెట్టిందన్నారు. అలాగే గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణంకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని, పాడి రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తూతూ మంత్రంగా పంచాయతీ పాలక మండలి సమావేశం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట గ్రామపంచాయతీ పాలక మండల సమావేశం తూతూ మంత్రంగా సాగిందని పలువురు పంచాయతీ వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డు సభ్యుల సమావేశంలో పదిమంది వార్డు సభ్యులు హాజరైన కోరం లేని లేని కారణంగా సమావేశం వాయిదా పడినట్లు అధికారులు అంతర్గతంగ ధ్రువీకించడం ఏంటని హాజరైన పలక మండలి సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలో జరుగుతున్న అవినీతిపై కొంతమంది వార్డు సభ్యులు ఆధారాలతో సహా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ నేటికీ వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ప్రశ్నించారు. పంచాయతీలో ప్రతిసారి నిర్వహించే పాలకమండలి సమావేశంలో కొందరు పాలకమండలి సభ్యులు హాజరుకారు మరి కొందరు హాజరైనప్పటికీ సజావుగా సాగినీయకుండా వ్యవహరిస్తున్న తీరు పంచాయతీ ప్రజలలో తీవ్ర అనుమానాలకు లేవనేత్తుతున్నాయి. మరికొందరు పాలక్ మండల సభ్యులు మాత్రం పంచాయతీ అధికారులు వార్డు సభ్యులకి సముచిత స్థానం కల్పించడం లేదని కొంతమంది వార్డు సభ్యులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పంచాయతీలో అధికారులపై స్తానిక నాయకులు ఒత్తులు వల్లే ఈ గందరగోళానికి ముఖ్య కారణమని కూటమి ప్రభుత్వంలో ఉన్న కొందరు వార్డు సభ్యులు చర్చిస్తున్నారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ వీడి టిడిపి పార్టీలో చేరిన వారిని స్థానిక అధికారం పార్టీ నాయకులు కలుపుకొని వెళ్లుంటే నేడు పంచాయితీ పాలన అభివృద్ధి దోహదపడే అవకాశం ఉండేదని కూటమి పంచాయతీ పాలకమండలి సభ్యులు అంటున్నారు. ఏదేమైనాప్పటికీ ఇకనైనా నాయకులు అధికారులు రేణిగుంట గ్రామ పంచాయతీపై దృష్టి సాధించి ప్రజా సమస్యలు తీర్చే విధంగా చూడాలని ప్రజల కోరుకుంటున్నారు.

## తాగునీటి ఎద్దడి తలెత్తకుండా బోర్లు, మోటార్లు మరమ్మతులు చేయండి

### – కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో తాగునీరు అందించే బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేసి ప్రజలకు సమృద్ధిగా నీరు అందించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలో 48, 49 వార్డులైన జీవకోన, రాజీవ్ గాంధీకాలనీ, రాఘవేంద్ర కాలని, లెప్రసి కాలని, కూరపాటి లే ఔట్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు అన్నా అనిత, అన్నా సంధ్య, అనిల్ కుమార్, ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి తనిఖీలు చేశారు. పలు చోట్ల నీరు రావడం లేదని, పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే మురుగు కాలువలు లేకుండా ఉన్న ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసేందుకు, మరమ్మత్తులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. శ్మశానం శుభ్రంగా ఉంచాలని, గేట్ ఏర్పాటు చేసి ఆకతాయిలు రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయిస్తామని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చేలా, బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.





## ఐదు కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మేర్లపాక హరిజనవాడ దగ్గర ఇద్దరు వ్యక్తులును ఏర్పేడు పోలీసులు అరెస్ట్ చేసి వారి దగ్గర నుంచి 5 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. తిరుపతి జిల్లా హర్షవర్ధన రాజు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎస్పీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా సంకల్పించిన భాగంగా తిరుపతి డ్రగ్ రహిత టెంపుల్ సిటీగా చేయవలెనని సంకల్పంతొ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ముద్దాయిలు వివరాలు1 ఎం నవీన్ కుమార్ 20 సంవత్సరాలు తిరునామాలై డిస్ట్రిక్ట్. మునిస్వామి కత్రివల్లి 21 సంవత్సరాలు వేలూరు డిస్ట్రిక్ట్ తమిళనాడు వారుగా గుర్తించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ఆచారి, రేణిగుంట డిఎస్పి వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పేడు సిఐ జయచంద్ర తన సిబ్బందితో మేర్లపాకర్ల హరిజనవాడ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించడంతో వారివద్ద దగ్గర 5 కిలోల గంజాయి లభ్యమైంది. వెంటనే పంచాయతీ దార్ల సమక్షంలో సీజ్ చేసి ఏర్పేడు పిఎస్‌లో కేసు నమోదు చేసి రిమాండ్ పంపించారు. వారిని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు. ఏర్పేడు సీఐ జయచంద్ర, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వారి సిబ్బందిని ఎస్పీ అభినందించడం జరిగింది.




## గీత కార్మికులకు మద్యం దుకాణాలు

### – ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్

**వెంకటగిరి, మేజర్ న్యూస్:** వెంకటగిరి మున్సిపాలిటీ, బాలయపల్లి, డక్కిలి మండలాల లోని కల్లుగీత కార్మికులకు 2025-2026 రెండు సంవత్సరాల పాటు 3 మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) విజయ్ శేఖర్ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణం లోని ప్రోహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెంకటగిరి నియోజకవర్గం లోని మూడు మండలాల్లో ఉన్న కల్లుగీత కార్మికులు, ఉపకులాల జనాభా దామాషా ప్రకారం గీత కార్మికులకు 3 మద్యం దుకాణాలను తిరుపతి కలెక్టర్ కేటాయించారని డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ పేర్కొన్నారు. ఈ దుకాణాలకు ఫిబ్రవరి ఐదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు సమీపంలోని ఎక్సైజ్ స్టేషన్‌లో గానీ, ఆన్లైన్ లో గానీ దరఖాస్తులు స్వీకరిస్తామని అయన తెలిపారు. ఏడో తేదీన తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్దతి ద్వారా దుకాణాలు కేటాయిస్తారని డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ తెలిపారు. దరఖాస్తు రుసుం రూ.2 లక్షల రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించించడం జరిగిందని అయన అన్నారు. దరఖాస్తు చేసుకునే వారు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఓటరు ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్సు,పాన్ కార్డు, ఆధార్ కార్డు ఏదైనా గుర్తింపు కార్డు సమర్పించాలని డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ తెలిపారు.





## ప్రభుత్వ గృహాలు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయండి : పీడీ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు సొంత ఇల్లు ఉండాలి అనే సంకల్పంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ గృహ సముదాయాలు ఉండాలని దయ్యంతో నిర్మాణాలు జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని తెలియజేయడంతో బుధవారం ప్రభుత్వ అధికారులు పీడీ దయాకర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిఈ మోహన్ తదితరులు పట్టణం రాజీవ్ నగర్. ఊరందరు ప్రాంతంలో ఉన్న లేఔట్స్ ను సందర్శించి కాంట్రాక్టర్లకు బిల్లులు బకాయిలు సకాలంలో వస్తాయని ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు నాణ్యత నిర్మాణాలు పాటించాలని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ రమణయ్య, కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నేత రమేష్ నాయుడు,కాంట్రాక్టర్ మేస్త్రి బత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా : ఎమ్మెల్యే పాశిం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ క్రమంలో ఈ ప్రాంతంలో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం నెలటూరు పంచాయతీలోని సవట గిరిజన కాలనీలో ఎమ్మెల్యే అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు గ్రామ సభ నిర్వహించారు. గూడూరు శివారు ప్రాంతమైన చవట గిరిజన కాలనీలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సమస్యలు పరిష్కరించాలని గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటిని ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు . అదే విధంగా అన్యాక్రాంతమై ఉన్న పేదల భూములను విడిపించి తిరిగి వారికి అందజేసే విధంగా రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. . రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలో స్మశాన వాటిక ను ఏర్పాటు చేస్తామని. వీధిలైట్లు. నూతన స్తంభాలు ఏర్పాటు. మంచినీటి వసతి. 91 వ



సంవత్సరం ముందు ఇచ్చిన నివాస గృహాలకు బదులు నూతన ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేస్తామన్నారు. ఆ దిశగా సచివాలయ సిబ్బంది గిరిజనులకు అవగాహన కల్పించి వారికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నేలబెల్లి భాస్కర్ రెడ్డి. వెంకటేశ్వర రాజు. మట్టం శ్రావణి. హౌసింగ్.ట్రాన్స్కో రెవెన్యూ. మండల పరిషత్. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధనంతో జగన్ జల్సాలు : ఎమ్మెల్యే అమర్

- రూ. 10 లక్షల కోట్ల అప్పు
- ఏడాదికి అసలు, వడ్డీ చెల్లింపు భారం రూ. 71వేల కోట్లు
- ప్రభుత్వానికి గుది బండలా జగన్ చేసిన అప్పులు

**పలమనేరు పలమనేరు, మేజర్‌న్యూస్:** జగన్మోహన్‌రెడ్డి తన విలాసాలు, జల్సాలకు వేల కోట్ల ప్రజాధనాన్ని దుబారా చేశారని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తన కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జగన్ ఐదేళ్ల పరిపాలనలో 10 లక్షల కోట్ల అప్పు చేసి ఆర్థిక వ్యవస్థ దివాలా తీసే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. గడిచిన ఏడు నెలలలో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు,ఫీజు రీయంబర్స్మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలను రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందన్నారు. అప్పులు కూడా పుట్టని స్థితి రాష్ట్రంలో ఏర్పడిందని ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు,వడ్డీ చెల్లించాల్సి వస్తోందన్నారు. ఇవన్నీ ప్రస్తుత ప్రభుత్వానికి గుదిబండలా మారాయని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఈ స్థాయిలో బకాయిలు చేయలేదని,తెచ్చిన అప్పులు ప్రభుత్వం ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు జల్సాలకు ఖర్చు పెట్టుకోవడం దారుణమన్నారు. తన ఐదేళ్ల అధికారాన్ని అడ్డం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని భూ



కేటాయింపులు,గనుల తవ్వకాలు, సోలార్ అనుమతులు ఇలా ప్రతి అంశంలో పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టి టిడిఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్లు కొనుగోలు, రేషన్ బియ్యంలోను చేతివాటం చూపారని అన్నారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు లాంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్వాకంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని ఇది ప్రస్తుత ప్రభుత్వానికి పెను భారమై ప్రజల పాలిట శాపంగా మారిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### భాజపా తిరుపతి జిల్లా అధ్యక్షునిగా

## బాధ్యతలు స్వీకరించిన సామంచి శ్రీనివాస్

**- హాజరైన కూటమి పార్టీల ప్రధాన శ్రేణులు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీలో ప్రధానంగా సేవ చేయడమే లక్ష్యంగా కార్యకర్త స్థాయి నుండి రావడం పరిపాటి.. అలా వస్తున్న వాళ్లలో పురాణాలైన మహాభారతంలో (అర్జునుడు) సవ్యసాచి లా సారథ్యం వహించినట్లు.. రుపతి జిల్లాలో సామంచి శ్రీనివాస్ ప్రముఖ పాత్ర పోషిస్తూ.. సవ్యసాచిలా సేవ చేయడం సామంచి సేవలకు సత్కారంగా బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్ష పదవిని సామంచి శ్రీనివాస్ కు కట్టబెట్టడం భారతీయులు గర్వించదగ్గ విషయమని సామంచి బాధ్యతలు స్వీకరించే అభినందన సభలో పొగడ్తల వర్షం కురిపించారు. బుధవారం సాయంత్రం తుడా కచ్చపీ ఆడిటోరియం నందు జరిగిన సభలో కూటమి పార్టీలైన బిజెపి, జనసేన, టిడిపిల ప్రధాన నాయకులు, తిరుపతి జిల్లా నియోజకవర్గాల లోని ఎమ్మెల్యేలు, మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు తిరుపతి జిల్లా కూటమి పార్టీల ప్రధాన శ్రేణులు హాజరై.. దేశంలో భారతీయ జనతా పార్టీ పాలనలో చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ సభా కార్యక్రమానికి ముందు తిరుపతి నగరంలో జరిగిన .. బిజెపి బైక్ ర్యాలీ తో సిటీ ఆరంజ్ రంగు మయంగా మారింది.





## శివయ్య సేవలో పద్మశ్రీ సుభాష్ పాలేకర్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్లను పద్మశ్రీ సుభాష్ పాలేకర్ క్రిషి వ్యవసాయ బుధవారం దర్శించుకున్నారు. దర్శనానంతరం దేవస్థానం అర్చకులు వేద ఆశీర్వాదం, దేవస్థానం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి కె సుభాష్ పాలేకర్ (క్రిషి) దక్షిణ భారత సాధకుడు విజయరామ్ జీ, ఎస్వీయు ఎన్ఎస్ఎస్ మీడియా కోఆర్డినేటర్ డా. పాకనాటి హరికృష్ణ, డా. గంగాధర్, ఏరియా హాస్పిటల్ మాజీ చైర్మన్ రామకృష్ణ, రాంజీ పాల్గొన్నారు.

## సామంచి శ్రీనివాస్ కు సన్మానం



**తిరుపతిరూరల్ మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సామంచి శ్రీనివాసకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ తేజవతి బుధవారం ఆయనకు జరిగిన సన్మానంలో శుభాకాంక్షలు తెలియజేశారు.

## భరద్వాజ తీర్థంలో వైభవంగా తైఅమావాస్య ఉత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి భరద్వాజ తీర్థంలో బుధవారం అమావాస్య సందర్భంగా శీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడుకు విశేష అభిషేక పూజలు అందుకున్నారు. స్వామి అమ్మవార్లకు విశిష్ట అభిషేకాలు శాస్త్ర యుక్తంగా నిర్వహించి, వేదోయుక్తంగా పూర్ణ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంకు అధిక సంఖ్యలో భక్తులు భరద్వాజ తీర్థానికి విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకుని భక్తి ప్రభక్తులతో ప్రణమిల్లారు. భక్తజన బాంధవుడు శ్రీకాళహస్తీశ్వరుడు భక్తులు చెందకే వచ్చి అనుగ్రహించే ముక్తి ప్రదాత పరమేశ్వరుడు భరద్వాజ మహర్షి కోరిక మేరకు ఆయన చెందకే వచ్చి పూజలు అందుకున్న వైనంగా శ్రీకాళహస్తి క్షేత్రంలో తై అమావాస్య ఉత్సవాన్ని ప్రతి ఏడాది వైభవోపేతంగా నిర్వహిస్తారు. శుక్రవారం త్యై అమావాస్య ను పురస్కరించుకొని శ్రీకాళహస్తి ఆలయం నుంచి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా భరద్వాజ తీర్థానికి తీసుకువచ్చారు. భరద్వాజ తీర్థంలోని భరద్వేశ్వర స్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లను కొలువు తీర్చారు.. ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో కలసస్థాపన పూజలు జరిపి అనంతరం స్వామి అమ్మవార్లకు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశిష్ట అభిషేకాలను జరిపారు. అనంతరం స్వామి అమ్మ వాళ్లకు దివ్య అలంకారాలు చేసి ధూప దీప నైవేద్యాలు నివేదించి వేద మంత్ర పుష్పం సమర్పించి, వేదో యుక్తంగా పూర్ణ హారతులు సమర్పించారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అభిషేకాన్ని తిలకించి భక్తి ప్రభక్తులతో శంభో శంకర అంటూ మొక్కులు చెల్లిస్తూ ప్రణమిల్లారు. ఈ విశేష ఉత్సవంలో ఈవో బాపిరెడ్డి, ఆలయ అధికార కృష్ణారెడ్డి, సుదర్శన్, హరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







# కురుబ జాతర అభివృద్ధికి ఎంపీడీఓకు వినతి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని కోలమడుగు పంచాయతీ కదిరి ముత్తన పల్లి గ్రామంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి పెద్ద దేవర జాతర ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని, ఈసారి పెద్ద కురుబ జాతర మార్చి 10 వ తారీఖు నుండి 15 తారీకు వర కు జరగనున్నట్లు తెలిపారు.ఇందులో సుమా రు మూడున్నర వేల నుండి నాలుగు వేలు కుటుంబాలు బండ్లు ఈ జాతర కు హాజరవుతారని ధర్మకర్త తెలిపారు.ఈ కార్యక్రమానికి పలు అభివృద్ధి పనులు కోసం ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఉపాధ్యక్షుడు కే కోదండరెడ్డి, సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మాజీ సింగల్ విండో అధ్య క్షులు మునిరత్నం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామకృష్ణప్ప, శ్రీరాములు, పంచాయతీ సర్పంచ్ మంజునాథ్,ఆనంద్ రెడ్డి,సిద్ధప్ప, జయప్ప,పలువురు కురుబ కులస్తుల పాల్గొన్నారు.

# ఉషారాణి కి నివాళులర్పించిన నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి



**కార్వేటినగరం: మేజర్ న్యూస్:** మండలంలోని గోపిశెట్టిపల్లి దళితవాడకి చెందిన ఉషారాణి (25) అనారోగ్యంతో మృతి చెందారు. విష యం తెలుసుకున్న గంగాధర నెల్లూరు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి గ్రామానికి చేరుకుని ఉషారాణి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉషారాణి తల్లిదండ్రులు గత కొద్ది సంవత్సరాలు క్రితం మృతి చెందగా ప్రస్తుతం తన అన్న ప్రవీణ్ సంరక్షణలో ఉండగా అనారోగ్యంతో ఉషారాణి కూడా మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదచాయులు అలముకున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సుఖాల మెట్ట పంచాయతీ సుఖాలమెట్ట గ్రామం సమీపంలో టాటా ఏసీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే పట్టణంలోని తాటిమాకుల పాలెంకు చెందిన ఆదినారా యణ కుమారుడు నవీన్(36) ఉదయం మదనపల్లి కు ద్విచక్ర వాహనంలోవిధులకు వెళుతూ అటు నుంచి వస్తున్న టాటా ఏసీ డికొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇరు వర్గాల మధ్య ఘర్షణలో 13 మందిపై కేసు నమోదు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలంలోని ముక్కరవానిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గంగమాంబ పురం పరిధిలోని సర్వే నెంబర్ 202/5 సుమారు మూడు ఎకరాలు 72 సెంట్లు ప్రభుత్వ భూమిని అక్రమంగా సాగు చేస్తున్నారని పలుసార్లు ఫిర్యాదు చేసిన ఫలితంగా నిన్నటి రోజు తాసిల్దారు స్థలానికి వెళ్లి సర్వే నిర్వహిస్తుండగా లోకనాథ్ రెడ్డి వర్గీయులు ఐదు మంది మహేష్ వర్గీయులు 8 మందిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# మొదటి ఘాట్ రోడ్‌లో కారు ప్రమాదం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే మొదటి ఘాట్ రోడ్లో ప్రమాదం చోటుచేసుకుంది .ఇవాళ తెల్లవారి జామున 7వ మైలు మలుపు వద్ద కారు కంట్రోల్ తప్పి పిట్ట గోడను ఢీకొంది. ఈ ఘటనలో కారులో ప్రయా ణిస్తున్న నలుగురు భక్తులకు గాయాలయ్యాయి. వేగంగా గోడను ఢీకొనడంతో కారు ముందుభాగం ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని తిరుమల అశ్విని ఆసుపత్రికి తరలించారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ

**– ప్రముఖ వ్యాపారవేత్త జి గిరిధర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చిందేపల్లి పల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతికి శ్రీ పార్వతి సమేత సిద్దేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ తరఫున క్రికెట్ టోర్నమెంట్ ఆలయ ధర్మకర్త డాక్టర్ గంగలపుడి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం ఫైనల్ లో చిందేపల్లి హోమ్ టీం అండ్ గజా లెవెల్స్ వారి మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఇందులో హోమ్ టీమ్ అయినటువంటి చిందేపల్లి గెలుపొందడం జరిగింది. వారికి టెంపుల్ ట్రెజరరీ గంగలపుడి పార్థసారథి రెడ్డి విన్నర్ ప్రైజ్ 12 వేల రూపాయలు కప్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్లు మరి ఇంకెన్నో మనం జరుపుకోవాలని మీరందరూ కలిసికట్టుగా ఆడి మన ఊరి ప్రఖ్యాతను పెంచాలని హోమ్ టీం చిందేపల్లికి సూచించడం జరిగింది.

# గీత కార్మికులు మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకోండి

**– డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్**




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖ డివిజన్ పరిధిలో గీత కార్మికులకు నాలుగు మద్యం షాపులను కేటాయించినట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ తెలిపారు. నాలుగు షాపులను ఈడిగ కులస్తులకు కేటాయించామని, రేపటి నుంచి వచ్చే నెల ఐదో తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల్లో గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించాలన్న నిర్ణయం మేరకు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ, తొట్టంబేడు, కె.వి బి పురం, శ్రీకాళ హస్తి రూరల్ లో ఒక్కొక్క షాపు చొప్పున నాలుగు షాపులను కేటాయిం చినట్లు తెలిపారు. ఈ నాలుగు షాపులు శ్రీకాళహస్తి పరిధిలోఈడిగ కులస్తులకు కేటాయింపు జరిగినట్లు తెలిపారు. ఈడిగ కులస్తులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. సంబంధిత తాహ సిల్దార్ కార్యాల యం నుంచి కుల ధ్రువీకరణ పత్రం తీసుకువచ్చి షాపులకు దరఖాస్తు చేయాలని రేపటి నుంచి ఫిబ్రవరి 5 వతేదీ సాయంత్రం లోపల దర ఖాస్తులను ఆన్లైన్. ఎక్సైజ్ కార్యాలయంలో నేరుగా ఇవ్వవచ్చని తెలి పారు. 2 లక్షల రూపాయలు ధరవాతు చెల్లిస్తేనే అప్లికేషన్ డౌన్లోడ్ అవుతుందని, ఈ మద్యం షాపులకు ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు తెలి పారు.. ఈ అవకాశాన్ని ఈడిగ కులస్తులు వినియోగించుకొని దం ఖాస్తు చేసుకోవాలని కోరారు.. వచ్చేనెల 7వతేదీన కలెక్టరేట్లో దరఖాస్తు చేసిన వారి సమక్షంలో లాటరీ సిస్టంలో ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. ఎంపికైన తర్వాత వారి కుల ధ్రువపత్రాన్ని మరోసారి నిర్ధారణ చేస్తామని తప్పుడు పత్రాలు సమర్పిస్తే క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుంచు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడు లేనివిధంగా గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించడం హర్షనీయమని వీటిని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెంది నందుకు ఆయా కులస్తులు తగు చరవుచూపి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇతర వివరాలకు శ్రీకాళహస్తి ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు ఈసమావేశంలో ఎక్సైజ్ సీఐ లావణ్య ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 8 మందికి రూ.80 వేలు జరిమానా

**– ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణచారి**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 8 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం 8 మందికి రూ.80,000 జరిమానా విధించారు. రోడ్డుపైన వాహనదారులకు, పాదచారులకు, ఇబ్బంది కలుగజేసే రోడ్డుకి ఇరువైపులా వ్యాపారాలు చేస్తూ ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న 40 మంది వ్యక్తులపై U/S 285 BNSS ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టు యందు హాజరు పెట్టగా ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున మొత్తము రూ.20,000/- ల జరిమానాగా స్పెషల్ కోర్ట్ ఇన్చార్జి మూడవ అదనపు జ్యుడీషియల్ సివిల్ జడ్జి జరిమానా విధిస్తూ గౌరవ జడ్జి తీర్పునిచ్చారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.



# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలో ట్రాఫిక్ తో వాహన దారులు,పాదచారులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బుధవారం డీఎస్పీ గీతా కుమారి ని గూడూరు పట్టణ బిజెపి నాయకులు కోరారు. గూడూరు డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గీతాకుమారిని ప్రముఖ పారిశ్రామిక వేత్త చావా వాసుదేవరావు తో పాటు గూడూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు కే.దయాకర్,మాజీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడులు డీఎస్పీ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ప్రధానంగా గూడూరు ఒకటో పట్టణంలోని హాస్పిటల్ రోడ్డు నుండి ,సంఘం థియేటర్,రైల్వే అండర్ బ్రిడ్జి,రెండో పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద ట్రాఫిక్ వల్ల వాహన దారులు ఇబ్బందులతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన డీఎస్పీ పట్టణంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించి గుర్తించామని నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,ఐ.సురేష్ బాబు,,శివ తదితరులున్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి, లింగాపురంలలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించినట్లు పశు వైద్యాధికారిని డాక్టర్ సరిత తెలిపారు. పశువులకు నట్ట లు, పిడుదుల నివారణకు మందులు వేసినట్లు ఆమె చెప్పారు.చూలు పశువులకు పరీక్షలు నిర్వహించి, ఎదకురాని పశువులను పరీక్షించి వాటికి కావాల్సిన ఔషధాలు పంపిణీ చేశామన్నారు ఈ సందర్భంగా పాడి రైతులతో మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పశువులకు ఇన్సూరెన్స్ చేసుకుంటే ప్రమాద వశాత్తు పశువులు మరణిస్తే ప్రభుత్వము నష్టపరిహారం చెల్లిస్తుందని, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లక్షల రూపాయలు పెట్టుబడితో పశువులనుకొని వాటిని నిర్లక్ష్యం చేస్తే నష్టపోతారని అప్పుడప్పుడు తప్పనిసరిగా పశువులను కడిగి దోమల నివారణ మందులను వాడాలని అప్పుడే పశువులు ఆరోగ్యం తోపాటు ఎదుగుదల కూడా ఉంటుందని వాటికి కావాల్సిన పోషక పదార్థాలు అందిస్తే పాల ఉత్పత్తి కూడా పెరుగుతుందని పాడి రైతులకు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో 450 పశువులకు బూటాక్స్ స్ప్రే, 150 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచులు, పశువైద్యాధికారులు, సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీలో వ్యర్థ పదార్థాలు తొలగింపు

**- డిఎస్పి కె నరసింహమూర్తి, సీఐ వెంకటేశ్వర్లు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్ పోలీసులు శ్రీకాళహస్తి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ కాళీ ప్రదేశంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాళీ ప్రదేశంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు. మద్యం ఖాళీ సీసాలు విచ్చలవిడిగా పారవేయడం జరిగింది. అక్కడ ప్రాంతం అంతా చెత్త శ్రీకాళహస్తి మున్సిపల్ సిబ్బంది ద్వారా తొలగించడం జరిగిందని శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి. శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కాలేజీ ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో ఉన్న యువకులకు సైబర్ క్రైమ్‌లు గురించి అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహ మూర్తి. డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్, స్టూడెంట్స్ ఈవినింగ్ వాకర్స్ పాల్గొనడం జరిగింది.



## సూర్య కథనానికి స్పందించిన ఆర్ అండ్‌బి అధికారులు



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తిన్నెలపుడి గ్రామం నుంచి కోటకు కలిసే రహదారిలో డివైడర్‌కు బోర్డ్ పెట్టకపోవడంతో గతంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు నెలకొన్నాయి . గతంలో ఈ చోటు రోడ్డు ప్రమాదానికి నిలువెత్తు రూపంగా ఉండేది. రాత్రి సమయంలో దూరం నుంచి ప్రయాణం చేసే వాళ్లకు ఈ బోర్డ్ పెట్టకపోవడంతో వాళ్లకు రాత్రిపూట సరిగ్గా కనిపించేదే కాదు దీనివల్ల ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగాయి. సూర్య రాసిన కథనానికి ఆర్‌అండ్‌బి ఏ ఈ స్పందిస్తూ డివైడర్ కు వెంటనే బోర్డ్ పెట్టడంతో స్థానిక ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం-ప్రిన్సిపాల్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని వెదురుకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అన్నారు. బుధవారం డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు, టీచర్స్ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని, దీనితోపాటు తల్లిదండ్రుల పాత్ర అంతే కీలకమైనదని అన్నారు. తల్లిదండ్రులు తరచుగా కళాశాలకు విచ్చేసి తమ పిల్లలు కళాశాలకు సక్రమంగా వస్తున్నారా లేదా అని గమనించాలని అన్నారు. కళాశాలలో ఎంపీ నిధులతో మంచి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు అయినదని, దీనిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లూరులో 10 మద్యం బాటిల్స్ పట్టివేత



**వాకాడు మేజర్‌న్యూస్:** అక్రమంగా బెల్ట్ షాపు నిర్వాక దారుడు వద్ద మద్యం అమ్ముతున్న 10 మద్యం బాటిల్స్ ను ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వాకాడు ఎక్సైజ్ సీఐ ప్రసాద్ మేరకు వాకాడు మండలం కల్లూరు పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం గ్రామంలోని సమీపంలో కూల్ డ్రింక్ షాప్‌లో మద్యం అమ్ముతున్నాడని సమాచారం అందడంతో సమాచారం మేరకు దాడులు చేయగా 19 మద్యం బాటిల్స్ పట్టుకొని కేసు నమోదు చేసి పాకం చెంగయ్యను అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ రాధాకృష్ణ, రాజయ్య, కానిస్టేబుల్స్ పి వెంకటేశ్వర్లు, రమణయ్య, పోలయ్య, జయ చంద్ర తదితరులు ఉన్నారు.



## భక్తిశ్రద్ధలతో తై అమావాస్య ప్రత్యేక పూజలు

### - పాల్గొన్న తెదేపా సీనియర్ నాయకుడు బి రవీందర్ రెడ్డి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని బట్లకనుపూరు గ్రామంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం నాడు తై అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా తెదేపా సీనియర్ నాయకులు బి. రవీంద్రారెడ్డి, తాసిల్దార్ పద్మావతి , రూరల్ సీఐ సంగమేశ్వరరావు, ఓజిలి ఎస్సై స్వప్న, డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన్ రాజు, అరేయ్ విజయ్ కుమార్ ,పాల్గొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి ఆనవాయితీగా ఈరోజు ప్రత్యేకంగా జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. దీని ద్వారా గ్రామంలో పాడి, పంటలు సుభిక్షంగా పండి, గ్రామంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ ఈవో రవికృష్ణ, స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పి.యుగంధర్, బాలాజీ, శ్రీధర్ రెడ్డి, సుబ్బయ్య, వాసు, నాగయ్య , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎలాంటి తప్పులు లేకుండా లెప్రసి సర్వే చేపట్టండి

### - అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ వెంకటప్రసాద్

**యాదమరి, మేజర్‌న్యూస్:** దేశంలో కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని ఉద్దేశంతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి సర్వే చేస్తున్నారని ఈ సర్వే సమగ్రంగా ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా లెప్రసీ అండ్ ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్, అడిషనల్ డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ వెంకటప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన యాద మరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 20వ తేదీ నుండి చేపట్టిన లెప్రసీస్ సర్వేకు సంబంధించిన పలు అంశాలపై వైద్యాధికారితో చర్చించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న సర్వే వివరాలను రికార్డులను పరిశీలించారు. కుష్టు వ్యాధిని దేశం నుండే తరిమేయాలనే ఉద్దేశంతోనే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ సర్వేను నిర్వహిస్తున్నామని చైత్ర స్థాయిలో ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్ హెచ్ పి లు చేస్తున్న ఇంటింటి సర్వేను సూపర్వైజర్లు వైద్యాధికారి సైతం ఒక పర్యాయం క్రాస్ ఎగ్జామ్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అనుమానంతో నమోదు చేసిన కేసులను వైద్యాధికారి పరీక్షించి నిర్ధారించాలన్నారు.



## అంగన్వాడీలను క్రమబద్ధీకరించాలని రాష్ట్రపతికి లేఖలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** అంగన్వాడీలను కోర్టు తీర్పు ప్రకారం క్రమబద్ధీకరించాలని,గ్రాటివిటీ అమలు చేయాలని దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా బుధవారం కార్వేటినగరం ప్రాజెక్టు అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రపతి కి లేఖలు రాశారు ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శి విజయ, మమత లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తున్నారని కోర్టు తీర్పు ప్రకారం ఐసిడిఎస్ ను సంస్థాగతం చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల అవుతున్న ఇప్పటివరకు సంస్థాగత చేయక పోవడం దారుణం అన్నారు. శిశు,మరణాలు రేటు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల కొద్దీ పని చేస్తున్న అంగన్వాడీ లపై పనిభారం పెంచి రకరకాల పద్ధతుల్లో మానసిక ఒత్తిడి కి గురిఅవుతున్నారని తెలిపారు. దానికి తోడు లిమూలకే నక్కపై తాటికాయ పడ్డట్టులి అధికారులు ఇష్టారాజ్యంలో వ్యవహరిస్తూ అంగన్వాడీల దగ్గర డబ్బులు వసూలు చేసే కార్యక్రమం తీవ్రమైంది అన్నారు. జిల్లాలోనే అత్యధికంగా పోషణ వాటిక సెంటర్లను నిర్వహించడం అధికారులకు కాసులు పంటగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డమ్మ ఎస్ ఆర్ పురం సెక్టార్ లీడర్లు అంగన్వాడీలు పాల్గొన్నారు.



## ప్రైవేట్ మోనాలిటీరేకల్ సంస్థలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని మోనాలిటీరేకల్ ప్రైవేట్ లిమిటెడ్, గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సంధ్య , అమర్నాథ్, ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పనివాళ్ళు, సిబ్బంది, అధికారులు బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి, చిత్తూరు బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ సమక్షంలో 50 మందికి పైగా రక్తదానం చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందులు ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, ఒరిస్సా, ప్రాంతం నుంచి జీవనోపాది కోసం వచ్చి పనిచేస్తున్నారు, కానీ వీళ్ల యాజమాన్యానికి సంబంధించిన చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, శ్యామ్ ముష్కల్ ఈ క్యు, రమేష్ చంద్ర, ప్రాజెక్ట్ మేనేజర్ ముఖేష్ కుమార్, గోపాలకృష్ణ, ఈశ్వరరావు, జోగేందర్ యొక్క సూచనలతో ఎంతో మంచి ఆలోచనతో ఈరోజు రక్తదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, డాక్టర్, అమర్నాథ్ మాట్లాడుతూ, అన్ని దానానికన్నా, రక్తదానం ఎంతో గొప్పది వీళ్ళకి ఇటువంటి మంచి ఆలోచన చెప్పి రక్తదానం ఇప్పిచ్చిన కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు, ఆ విధంగానే గుడిపాల వైద్యాధికారి సంధ్య మాట్లాడుతూ రక్తం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ రక్తము అత్యవసర పరిస్థితుల్లో, ఉన్నవాళ్లు ముఖ్యముగా గర్భవతులు, చిన్నపిల్లలు,మరియు ప్రమాదం జరిగిన వాళ్ళకి, ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, చిత్తూరు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందులు, ప్రియా, తేజు స్టాఫ్ నర్స్, సంతోష్, ల్యాబ్, టెక్నీషియన్ నారాయణ టెక్నీషియన్, మరియు గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చంద్రశేఖర్, విజయ, సెల్వి పాల్గొన్నారు.



## అధికారులను బెదిరిస్తే కఠిన చర్యలు

**డక్కిలి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అధికారులను బెదిరించినా కార్యాలయాల ముందు ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ మోర్ల శివశంకర్ తెలిపారు. తిరుపతి జిల్లా డక్కిలి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బుధవారం సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... డక్కిలి తహసీల్దార్ కార్యాలయంలో దగ్గవోలు గ్రామానికి చెందిన కామిశెట్టి రవికుమార్, కామిశెట్టి చంద్రశేఖర్ అనేవారు ప్రభుత్వ భూమిని పది సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ సదరు భూమికి హక్కుదారులుగా గుర్తిస్తూ వారిని ఆన్ లైన్ లో ఎక్కించవలసిందిగా డిప్యూటీ తహసిల్దార్ పి ప్రసన్న రాణిని కోరారన్నారు. ఇందుకు వారు తహసిల్దారు వారు వచ్చిన తర్వాత ఈ విషయంపై మాట్లాడుదామని డిప్యూటీ తహసీల్దార్ సదరు వ్యక్తులతో చెప్పారని, అయినా వారు డిప్యూటీ తహసీల్దార్ మాటలను లెక్కచేయకుండా కేకలు వేస్తూ రెవిన్యూ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తూ వారు వెంట తెచ్చుకున్న పెట్రోల్ క్యాన్ నుండి పెట్రోల్ ను ఇరువురు ఒకరిపై ఒకరు చల్లుకొన్నారని, డిప్యూటీ తహసీల్దార్ వారి నుండి పెట్రోల్ క్యాన్ లాక్కొని వారిపై నీళ్ళు పోసి వారి చర్యలను నిలువరించారని అన్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ తమ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసారని, ఇద్దరు వ్యక్తులపై బి.ఎన్.ఎస్ చట్ట ప్రకారం కేసు నమోదు చేసినామని తెలిపారు. ఎవరైనా సరే ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆత్మహత్య చేసుకుంటామని ప్రభుత్వ అధికారులను భయపెట్టిన బెదిరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.



